EF-153-2024

## II. తక్కువ ధర పార్శ్వ శాశ్వత పుట్టగొడుగులు పెంచే గదులు

అర్కా అవుట్‌డోర్ తక్కువ ధర పార్శ్వ శాశ్వత పుట్టగొడుగులు పెంచే గదులను 2018-19లో ఐ.సి.ఏ.ఆర్–ఐ.ఐ.హెచ్.ఆర్. అభివృద్ధి చేసింది. ఈ యూనిట్‌ను ఉపయోగించి పాల పుట్టగొడుగులను ఖాళీ ప్రదేశాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సులభంగా పెంచవచ్చు. శాశ్వత కట్టడాలతో పోలిస్తే కొత్తగా డిజైన్ చేయబడిన ఛాంబర్ తక్కువ ధరకు వస్తుంది.



| | | |
|---|---|---|
| నిడివి | : | 10 x 10 x 15 అడుగులు |
| సామర్ధ్యం | : | 350 బ్యాగులు (1 కిలో) లేదా 300 బ్యాగులు (2 కిలోలు) |
| దిగుబడి | : | నెలకు 70 నుంచి 85 కిలోలు |
| ఉపయోగించిన పదార్థాలు | : | MS రాడ్లు, 40 మెష్ నైలాన్ నెట్, గన్నీ షీట్లు |
| ప్రయోజనాలు | : | ఆరోగ్యకరమైన మరియు నాణ్యమైన పుట్టగొడుగుల ఉత్పత్తి, తక్కువ ఉత్పత్తి ఖర్చు |

## III. ఐ.సి.ఏ.ఆర్–ఐ.ఐ.హెచ్.ఆర్. రూపొందించిన సోలార్ ఎనర్జీ మరియు మల్టీఫ్యూయల్ స్టీమ్ జెనరేటర్ ఇంటిగ్రేటెడ్ వర్టికల్ ఆటోక్లేవ్ యూనిట్




| | | |
|---|---|---|
| ఉత్పత్తి | : | రోజుకు 250-300 వరి గడ్డి బ్యాగులు (1 కిలో) స్టెరిలైజేషన్ |
| శక్తి మూలం | : | విద్యుత్ లేదా ఎల్.పి.గ్యాస్ లేదా కట్టెలు |
| ప్రయోజనాలు | : | ఖాళీ ప్రదేశం (స్పేస్) వినియోగం మరియు బ్యాచ్‌ల నిర్వహణ సమయం తగ్గడం, బహుళ ఇంధనంతో నడవడం |

### కెలోసీబీ ఇండికా పుట్టగొడుగుల పంటలో కీటక నిర్వహణ

| పంట దశ | రసాయనం | మోతాదు | సూచన |
|---|---|---|---|
| బ్యాగులు నింపడానికి 24 గంటలు ముందు | ఫార్మాల్డిహైడ్ క్లోరోతలానిల్ | 20 మి.లీ /లీ నీటికి<br>2 గ్రా/లీ నీటికి | గాలిలో ఉన్న కలుషితాల నిర్వహణ |
| స్పాన్ రన్నింగ్ గదిలో వారానికి ఒకసారి | ఫార్మాల్డిహైడ్ క్లోరోతలానిల్ | 30 మి.లీ /లీ నీటికి<br>2 గ్రా/లీ నీటికి | గాలిలో ఉన్న కలుషితాల నిర్వహణ మరియు కీటకములను అరికట్టడం |
| బ్యాగులు ఖాళీచేయడానికి 24 గంటలముందు | ఫార్మాల్డిహైడ్ క్లోరోతలానిల్ | 50 మి.లీ /లీ నీటికి<br>2 గ్రా/లీ నీటికి | సెలరోజుల క్రాపింగ్ సమయంలో వృద్ధిచెందిన కలుషితాలను తొలగించుట.<br>వాడిన పుట్టగొడుగుల సబ్‌స్ట్రేట్‌ను (sms) పశువుల దాణాగా లేదా ఆర్గానిక్ ఎరువుగా వాడదలిస్తే ఈ రసాయనాలను సబ్‌స్ట్రేట్‌పై చిలుకరించరాదు. |
| పంట ముగిసిన తర్వాత : బ్యాగులు ఖాళీ చేసిన తర్వాత 3-4 రోజులపాటు గదిని మూసివుంచి పొడిగాఉంచాలి | ఫార్మాల్డిహైడ్ క్లోరోతలానిల్ | 50 మి.లీ /లీ నీటికి<br>4 గ్రా/లీ నీటికి | సెలరోజుల పుట్టగొడుగులు పెరిగే సమయంలో వృద్ధిచెందిన కలుషితాలను తొలగించుట. |

### ఐ.సి.ఏ.ఆర్–ఐ.ఐ.హెచ్.ఆర్. రూపొందించిన తాజా పుట్టగొడుగుల మరియు మొలకెత్తుటకు సిద్ధముగాఉన్న పుట్టగొడుగుల (ఆర్.టి.ఎఫ్. RTF) బ్యాగుల విక్రయ బండి



- ❖ ఈ బండి సాయంతో స్పానింగ్ చేయబడిన, పుట్టగొడుగులను పెంచే బ్యాగులతో పాటు, విక్రయానికి సిద్ధంగా ఉన్న తాజా పుట్ట గొడుగులను వినియోగదారుల వద్దకు సౌరశక్తితో నడిచే ట్రైసైకిల్ సాయంతో తీసుకుపోవడానికి అనువుగా రూపొందించబడింది.
- ❖ ఇది 40 మెష్ నైలాన్‌తో కప్పబడి కీటకాల ప్రవేశాన్ని అడ్డుకొంటూ, మంచిగా వాయుప్రసరణ జరిగేటట్లు చేస్తుంది.
- ❖ దీని చుట్టూ స్థానికంగా లభించే గోనె సంచితో కప్పబడి ఉండి నీటితో తడపడం ద్వారా చాంబర్ లోపల తేమను నిర్వహించడానికి వీలుగా ఉంటుంది.
- ❖ ఛాంబర్ లోపల 1 లేదా 2 కిలోల బ్యాగులను 36 వరకు పెట్టుకునే సామర్ధ్యం కలిగి ఉంటుంది.

భా.వ్య.ప.మ.–భారతీయ ఉద్యాన పంటల పరిశోధన సంస్థ, హెస్సరఘట్ట
Institute Technology Management Unit
ICAR-Indian Institute of Horticultural Research, Hessaraghatta Lake P.O.
Bengaluru – 560089 , Email : itmu.iihr@icar.gov.in
Contact No.: 080 – 23086100 , Extn.: 431

బుకింగ్ మరియు స్పాన్ నిర్ధారణ కోసం ఫోన్ నంబర్
Mobile No: 7090949605, Tel. No. 080 – 23086100, Extn.: 347, 348, 349
Email: mushroomiihr@gmail.com
Website : www.iihr.res.in/mushroom

**Compiled and Edited By :** Dr. Chandrashekara C.
**Contributors :** Dr. G. Senthil Kumaran, Dr. Meera Pandey & Dr. Chandrashekara C.
**Telugu Translation :** Dr. Sridhar V.
**Printing Funded By :** AICRP on Mushroom

ప్రచురణ: నిర్దేశకరు
భా.వ్య.ప.మ.– భారతీయ ఉద్యాన పంటల పరిశోధన సంస్థ,
హెస్సరఘట్ట, బెంగళూరు – 560089,
ఫోన్: 080 23086100
ఇమెయిల్: director.iihr@icar.gov.in వెబ్‌సైట్: www.iihr.res.in
June 2024

# పాల మరియు మాక్రోసైబ్ పుట్టగొడుగుల సాగు







పుట్టగొడుగుల ప్రయోగశాల
రక్షణ విభాగం
భా.వ్య.ప.మ.– భారతీయ ఉద్యాన పంటల పరిశోధన సంస్థ, హెస్సరఘట్ట

## పరిచయం

### పాల పుట్టగొడుగులు

- ❖ పాల పుట్టగొడుగులు (కాలోసైబ్ ఇండికా) ని సాధారణంగా "దుధీ చట్టా" అని పశ్చిమ బెంగాల్‌లో పిలుస్తారు.
- ❖ ఇది పశ్చిమ బెంగాల్ అడవుల నుండి సేకరించి ఆహారంలా వినియోగించబడే ఉష్ణమండల జాతి పుట్టగొడుగు.
- ❖ ఐ.ఐ.హెచ్.ఆర్. పుట్టగొడుగుల ప్రయోగశాల ద్వారా, 1989లో ఈ పుట్టగొడులను వాణిజ్య సరళిలో గడ్డి–ఆధారిత పంటగా సాగుచేసే సాంకేతికతను ప్రవేశపెట్టడం జరిగింది.
- ❖ ఈ పుట్టగొడుగుల పండ్ల శరీరాలు చాలా ఆకర్షణీయమైన తెలుపు రంగును కలిగి ఉంటాయి, పైలస్ మరియు మందపాటి కాడ, రెండూ తినదగినవి.
- ❖ ఈ పుట్టగొడుగు ముత్యపు చిప్ప మరియు గుండి పుట్టగొడుగులకంటే మెరుగైన నిల్వ సామర్ధ్యాన్ని కలిగి ఉంటుంది. నిల్వ సమయంలో బ్రౌనింగ్ కాదు.

### మాక్రోసైబ్ పుట్టగొడుగులు

- ❖ మాక్రోసైబ్ (మాక్రోసైబ్ గిగాంటియా) పుట్టగొడుగును 2017లో బెంగళూరులోని సిద్ధాపుర గ్రామం మరియు ఐ.ఐ.హెచ్.ఆర్. క్యాంపస్ ల నుండి సేకరించబడింది
- ❖ పుట్టగొడుగులు ప్రయోగశాల (ఐ.ఐ.హెచ్.ఆర్.) వాణిజ్య సరళిలో దానియొక్క గడ్డి–ఆధారిత సాగు విధానాన్ని 2022లో ప్రవేశపెట్టడం జరిగింది.
- ❖ ఈ పుట్టగొడుగుల పండ్ల శరీరాలు మృదువైనవి, చాలా ఆకర్షణీయమైన గోధుమ రంగులో ఉండి, పైలస్ మరియు కాడతో పాటు తినదగినవి.
- ❖ ఈ పుట్టగొడుగు ముత్యపుచిప్ప మరియు గుండీ పుట్టగొడుగులు కంటే మెరుగైన నిలువ సామర్ధ్యాన్ని కలిగి ఉండి, పాల పుట్టగొడుగులకంటే మంచి పోషకాహార విలువలు కలిగి ఉంటాయి.

### ప్రయోజనాలు

- ❖ పెరుగుదలకు మరియు ఫలవంతం చెందడానికి 30-35 డి.సెం.గ్రే. ఉష్ణోగ్రత పరిధి అవసరం. అందువల్ల ఉష్ణమండల వాతావరణానికి అత్యంత అనుకూలం.
- ❖ అద్భుతమైన నిల్వ సామర్ధ్యం కలిగి ఉంటుంది.
- ❖ నిల్వ సమయం లో గోధుమ రంగుకు మారే గుణం లేదు.
- ❖ ఆకర్షణీయమైన పాలవంటి తెలుపు మరియు గోధుమరంగు కలిగిఉంటుంది.
- ❖ సులభమైన సాగు పద్ధతి మరియు సబ్‌స్ట్రేట్‌ను మంచిగా ఉపయోగించుకొనేగుణంలో ముత్యపు చిప్ప పుట్టగొడుగును పోలిఉంటుంది.

## సాగు పద్ధతి

1. సబ్‌స్ట్రేట్ తయారీ
2. బ్యాగ్లు నింపడం మరియు స్పానింగ్
3. పాశ్చరైజేషన్/ స్టెరిలైజేషన్
4. స్పాన్ రన్నింగ్
5. కేసింగ్
6. పుట్టగొడులు పెరిగే దశ (క్రాపింగ్)

## సబ్‌స్ట్రేట్ తయారీ



- ❖ పుట్టగొడుగులను సాధారణంగా ముక్కలుగా తరిగిన వరి గడ్డి నింపిన పాలీప్రొపిలీన్ (PP) బ్యాగులపై పెంచుతారు
- ❖ గడ్డిని 2-3 గంటలు నీటిలో నానబెట్టాలి.
- ❖ ఇలా నానబెట్టడం వలన 65-70% తేమను పొందడానికి వీలుఅవుతుంది.
- ❖ నానబెట్టడం వరిగడ్డిమీద ఉన్నటువంటి కలుషితాలు తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

## సబ్‌స్ట్రేట్ పాశ్చరైజేషన్:

హానికరమైన సూక్ష్మజీవులను తొలగించే ప్రక్రియను పాశ్చరైజేషన్ అంటారు. ఇది రెండు విధాలుగా జరుగుతుంది.

### i) వేడి నీటి పాశ్చరైజేషన్:



- ❖ పొడి సబ్‌స్ట్రేట్‌ను నీటిలో 80-85 డి.సెం.గ్రే. వద్ద 2 గంటలపాటు ముంచడం ద్వారా వేడినీటి ట్రీట్‌మెంట్ అందించబడుతుంది.
- ❖ ముందుగా నానబెట్టకుండా కూడా తరిగిన పొడి గడ్డిని నేరుగా వేడి నీటిలో ఉంచవచ్చు.
- ❖ పాశ్చరైజేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించడానికి వేడిని కొనసాగించాలి.



### ii) ఆవిరి పాశ్చరైజేషన్:

- ❖ బాయిలర్‌లో ఉత్పత్తి చేయబడిన ఆవిరిని స్టెరిలైసేషన్ చేయడానికి తడిగావున్న సబ్‌స్ట్రేట్ పదార్థంతో పేర్చబడిన గదికి పంపడం ద్వారా ఆవిరి పాశ్చరైజేషన్ జరుగుతుంది. చాంబర్ లో ఉష్ణోగ్రత 60-65 డి.సెం.గ్రే. వద్ద 4 గంటల పాటు లేదా 80 డి.సెం.గ్రే. వద్ద 2 గంటలు నిర్వహించబడితేనే సంపూర్ణ క్రిమిసంహారక ప్రక్రియ జరుగుతుంది.

## స్టెరిలైజేషన్ పద్ధతి:



- ❖ కలుషితాలను నివారించడానికి స్టెరిలైజేషన్ అత్యంత ప్రభావవంతమైన మార్గం
- ❖ గడ్డిని నీటిలో 2-3 గంటలు ముందుగా నానబెట్టాలి. నానబెట్టిన గడ్డిని మెష్‌పై ఎండలో ఉంచి, తేమను 65%కి తగ్గించాలి.
- ❖ సరైన తేమతో కూడిన గడ్డిని బ్యాగుల్లో నింపి (బ్యాగ్‌కు 1 లేదా 2 కిలోలు) పి.వి.సి రింగ్‌ను (1–అంగుళం అంతర్గత వ్యాసం) బ్యాగ్ మెడను తయారు చేయడానికి చొప్పించి తేమ తీసుకోని పత్తితో ప్లగ్ చెయ్యాలి.
- ❖ బ్యాగులు 121 డి.సెం.గ్రే. ఉష్ణోగ్రత, 15 పౌండ్స్ పీడనం వద్ద 20 నిముషాలపాటు ఆటోక్లేవ్‌లో స్టెరిలైజ్ చెయ్యాలి.



## బ్యాగులు నింపడం మరియు స్పానింగ్

### పాలీప్రొపిలీన్ బ్యాగులు :



- ❖ గడ్డిని సబ్‌స్ట్రేట్‌గా ఉపయోగించే పాల పుట్టగొడుగులు పెంపకానికి పాలీప్రొపిలీన్ బ్యాగులు ఉత్తమమైన కంటైనర్‌లు (150 -170 గేజ్, 12x16 అంగుళాలు 1 కిలోకు మరియు 14x18 అంగుళాలు, 2 కిలోల తడి సబ్‌స్ట్రేట్ కు).
- ❖ పాశ్చరైజ్ చేయబడిన సబ్‌స్ట్రేటును బ్యాగ్లలో నింపి ఏకకాలంలో స్పానింగ్ ని ఇనాక్యులేషన్‌గదిలో చెయ్యాలి.
- ❖ బ్యాగ్ యొక్క మెడభాగం తడవని గుణం కలిగిన పత్తితో మూసి స్పాన్ రన్నింగ్ కోసం ఉంచాలి.

### స్పానింగ్



- ❖ పాశ్చరైజ్ చేయబడిన సబ్‌స్ట్రేట్ (సంచుల్లోని గడ్డి), లేయర్ స్పానింగ్ చేయవలయును.
- ❖ స్టెరిలైజ్ చేయబడిన సబ్‌స్ట్రేట్ బ్యాగ్ యొక్క ఉపరితలముపై స్పానింగ్‌చేసి బ్యాగ్‌ను మూసి నెమ్మదిగా కలియబెట్టాలి.

### స్పాన్ రన్నింగ్



- ❖ స్పానింగ్ ప్రక్రియ పూర్తి అయినతరువాత పాలిథీన్ బ్యాగులను తడి అంటని పత్తితో మూసివేయాలి.
- ❖ ఉష్ణోగ్రత 21-28 డి.సెం.గ్రే. వద్ద ఉంచాలి, కానీ 24-26 డి.సెం.గ్రే. వాంఛనీయం). ఈ దశలో నీరు లేదా కాంతిని అందించే అవసరం లేదు.

### కేసింగ్



- ❖ కేసింగ్ అనేది సబ్‌స్ట్రేట్‌పై పాశ్చరైజ్ చేసిన మట్టిని ఉంచే ప్రక్రియ. ఈ మన్ను, పుట్టగొడుగులకు భౌతిక ఊతం ఇవ్వడంతో పాటు సూదిమొనంత పుట్టగొడుగులను ప్రేరేపించడానికి ఉపకరిస్తుంది. సేలలో 20 % ఇసుక, 60-70 % తేమ ఉండేటట్లు చూసుకోవాలి.
- ❖ మట్టిలో 20 శాతము సుద్ద పొడి (సబ్బు రాయి పొడి) లేదా కాల్షియం కార్బోనేట్ ను (8 %) ను కలిపి 60-70 శాతం తేమ ఉండేటట్లు చూసినట్లయితే $p^{H}$ 7.5-8 కి చేరుతుంది. ఇది 60-65 డి.సెం.గ్రే. వద్ద 2-4 గంటలు లేదా 80 డి.సెం.గ్రే. వద్ద 1-2 గంటలపాటు పాశ్చరైజ్ చేయాలి.
- ❖ పూర్తిగా మైసీలియా కాలనీలు ఏర్పడిన బ్యాగ్‌లను పంటగదికి మార్చి, వాటిని తెరిచివుంచవలెను.
- ❖ ప్లాస్టిక్‌ను క్రిందికి మలిచి సబ్‌స్ట్రేట్‌ను సమం చేయాలి. చల్లటి పాశ్చరైజ్ చేయబడిన మట్టిని (2-3 సెం.మీ. మందం) సబ్‌స్ట్రేట్‌పై ఒక పొరగా సమంగా వ్యాపింప చెయ్యాలి. మరుసటి రోజు నుండి నీరు తప్పనిసరిగా ఇవ్వాలి.

### క్రాపింగ్

- ❖ కేసింగ్ చేసిన తర్వాత 10-15 రోజులకు సూదిమొనంత పుట్టగొడుగులు పుట్టుకువస్తాయి. ఈ దశలో పంట గదుల్లో 28-35 డి.సెం.గ్రే. ఉష్ణోగ్రత (30-32 డి.సెం.గ్రే., అయితే మంచిది), గాలిలో తేమ 80-85 %, మంచి వాయుప్రసరణ (క్రాస్ వెంటిలేషన్) మరియు వెలుగు ఉండేటట్లు చూసుకోవాలి.
- ❖ స్ప్రేయర్ ద్వారా నీరు చల్లాలి. అయితే ఎక్కువ నీరు ఇవ్వకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- ❖ కాంతి ని (డిఫ్యూజెడ్ లేదా ఫ్లోరెసెంట్ వ్యాప్తి) 12 గంటల సైకిల్ లో ఇవ్వవలసి ఉంటుంది.
- ❖ పైలస్ వ్యాసం 5-7 సెం. మీ ఉన్నప్పుడు పుట్టగొడుగులను కోయవచ్చు.
- ❖ అంటిపట్టుకొన్న మట్టిని, ఇతర శిధిలాలను తొలగించడానికి కాడ క్రింది భాగంలో కొద్దిగా కత్తిరించాలి. పుట్టగొడుగులను తాజాగా విక్రయించవచ్చు లేదా ఊరగాయగా తయారు చేసుకోవచ్చు.










## ముత్యపు చిప్ప పుట్టగొడుగులు పెంపకంకోసం తక్కువ ధర నిర్మాణాలు

### I. సౌర విద్యుత్ సమీకృత అవుట్‌డోర్ పుట్టగొడుగులు పెంచే యూనిట్





అర్కా సౌర విద్యుత్ సమీకృత అవుట్‌డోర్ పుట్టగొడుగులు పెంచే యూనిట్ ను 2018-19లో ఐ.సి.ఏ.ఆర్–ఐ.ఐ.హెచ్.ఆర్. అభివృద్ధి చేసింది. ఈ యూనిట్ ను ఉపయోగించి పాలమిల్కీ పుట్టగొడుగులను గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సులభంగా పెంచవచ్చు మరియు కొత్తగా డిజైన్ చేయబడిన మొబైల్ ఛాంబర్ శాశ్వత నిర్మాణాలతో పోలిస్తే తక్కువ ధరకు వస్తుంది.

| | |
|---|---|
| నిడివి | : 1.40 x 1.00 x 1.7 మీ |
| సామర్థ్యం | : 80 బ్యాగులు (1 కిలోవి) |
| దిగుబడి సామర్థ్యం | : నెలకు 20 నుంచి 30 కిలోలు |
| ఉపయోగించిన పనిముట్లు | : MS రాడ్లు 40 మెష్ నైలాన్ నెట్, గన్నీ షీట్లు, 1" CPVC పైపులు, వాటర్ ట్యాంక్, 30 W DC మిస్టింగ్ డయాఫ్రమ్ పంప్, నాజిల్స్, సోలార్ పవర్ ప్యానెల్, ఇన్వర్టర్, స్టోరేజ్ బ్యాటరీ మరియు టైమర్ |